# నవీన నాగరిక శిఖామణి

వావిలాల అద్వైతబ్రహ్మశాస్త్రి గారు

కొండలరావు నివాసస్థలం గోదావరిజిల్లా పేరూ రగ్రహారం. ఇంటిపేరు కస్తూరివారు. ఈయన తండ్రిగారు, రామారావుగారు రాజమహేంద్రవరం మునసబు కోర్టులో గుమాస్తాపని చేసి రిటైరైనాడు. ఆయన వుద్యోగం చేసేకాలంలోనే మనకొండలరావు రాజమండ్రి వీరేశలింగంహైస్కూలులో ఐదవఫారం చదువుతున్నాడు. ప్రతిక్లాసులోను మూడుసార్లు దండయాత్రలు కొట్టినా ఎలాగైతేనేం 9 వ క్లాసులోకి వచ్చానని కొంచెం గర్వం ప్రబలింది. అప్పుడు అయ్యగారికి కట్టు జుట్టు బొట్టు లలో మార్పు కలిగింది. పూర్వం వెనక పిలకవుంచుకొని ముందు వసారా తీయించుకునే వాడు. ఇప్పుడో, వెనక పిల కెగిరిపోయి ముందుకు దూకింది. అంటే మరేంలేదు. క్రాపింగ్ గా మారింది. క్రాపింగులో మరి యేక్రాపింగు అనుకున్నారు! బెంగాలి క్రాపింగు. సరే! ఇంక కట్టు పూర్వము బట్ట వారగోచీపెట్టినా పెద్దమనిషికొడుకులాగానే కనబడేవాడు. ఇప్పుడు, సూడకట్టులోకి దిగాడు. బొట్టుతీసివేసి ఫేసుపౌడరు అతికిస్తున్నాడు. మరి వేషం మారినట్టే గుణములుగూడ మారుతూ వచ్చాయి. ప్రొద్దున లేవంగానే కాఫీ నీళ్లు తగలాలి. కాఫీ కడుపులో పడడంతోటే ఖారాకిల్లీ బుగ్గలో నుంచుకోవటం, సిజర్సు సిగరెట్టు వెలిగించడం, నలుగురినీ పోగుచేయడం, వాళ్లతో బాతాఖానీ వేయడం; ఇన్ని సాగించాడు. ఈయన చదువుకు తోడు పోలయ్యామేడలో మంచిగాలివచ్చుటకు రోడ్డుమీద వచ్చేపోయేవా రందరు కనబడుటకు వీలైనగది పుచ్చుకొన్నాడు.

రామారావుగారు పింఛను పుచ్చుకోంగానే భార్యతో స్వగ్రామంకు బైలుదేరాడు. ఆయనకి కొండలరా వొక్కడే కొడుకు. ఆయనకూ 15 ఎకరాల పల్లం వుంది. సంవత్సరంకు 1500 రూపాయీలకు తక్కువ లేకుండా వస్తుంది. పింఛను డబ్బులు నెలకి 30 రూపాయీలు తీస్తున్నాడు.

రామారావుగారు రాజమండ్రి నుంచి కాపురము ఎత్తెయ్యగానే కొండలరావు హోటల్లో ప్రవేశించాడు. పూర్వం తండ్రిభయమన్నా వుండేది. ఇప్పుడో! అసలు స్కూలులో చదువుతున్నాడని పేరు. కాని, ఒకరోజు వెడ్తేవెడ్తాడు, 10 రోజులు ఫ్రెంచిలీవ్ పెడ్తాడు. ఇలా గడచిపోతూవుండగా మిక్టరం

పరీక్షలు వచ్చాయి. అప్పుడు మన కొండలరావు పుస్తకాలుతీసి డస్కు క్రింద పెడ్తేనేం, పక్కవాడివద్దచూస్తే నేం, కాపీచేసి పరీక్ష పరిసమాప్తి చేశాడు. కాని, మార్కులు కాపీ చేసేవాడికెలా వస్తాయో అలాగే మన కొండలరావుకు అన్ని సబ్జెక్టులోను వర్‌డిజిటు మార్కే!

రోజులు గడుస్తున్న కొద్ది షోకుకూడా బలుస్తున్నది. నెలకి నాలుగు వేసలైన్‌బుడ్లు, నాలుగు సన్‌లైటుసోపులు, న్యూయార్కులో నున్న ఇన్‌వెన్‌షన్ డెవెలిపింగు ఏజెంసీలో తయారుకాబడిన ఫేస్‌పౌడరుటిన్నులు ఒక నాలుగు ఖర్చయ్యేవి. కాని, వీటన్నిటికి డబ్బెక్కడిది అని మీరడుగుతారేమో! పుస్తకములు కొనుక్కుంటానని, బట్టలు చినిగిపోయినయి, కొనుక్కోవాలనని మిషలుపెట్టి వారమున కొకతాకీదును తండ్రికి పంపేవాడు. తండ్రి అమాయకం ముండావాడు అవటంచేత కొడుకు బి. యే., బి. యల్. ప్యాసుచేసి తననెత్తిమీద ఒరిగిస్తాడేమో అని వుత్తరం అందిన వెంటనే మారుమాటాడక మణియార్డరు చేస్తూవుండేవాడు.

ఇల్లా వుంటూవుండగా సాలుసరి పరీక్షలు గడచినవి. వేసంకాలం శెలవులు ఇచ్చారు కొండలరావుకు. శెలవులలో ఇంటికివెళ్లగానే ఇరుగుపొరుగు వుండే అయ్యలు, అమ్మలక్కలు, ఈనవీన పురుషుణ్ణిచూచి ఆశ్చర్యపడ్డారు. ఎందుచేత! కొండలరావు తలనుంచి కాళ్లవరకు పూర్తిగా రివల్యూషను అయిందని.

ఇంటికి రాగానే పాపం! మావాడు కష్టపడి వంటరిగా చదువుకొని వచ్చాడని తల్లి తండ్రి ఆనందసాగరంలో మునిగిపోయారు. 2 నెలలూ ఏదోవిధంగా ఎప్పుడు స్కూలురోజులువచ్చునాలని గడిపి తర్వాత మూట, ముల్లె తీసుకొని బయలుదేరాడు కొండలరావు రాజమండ్రికి. వెళ్లినతక్షణమేరిజల్టువచ్చినవనిన్నీ, కొండలరావు పేరు ప్యాస్‌లీస్టులో ఎంతవెతికినా గోచరంకాలేదనీ, స్నేహితులు చెప్పారు.

అంతట, ఇక రాజమండ్రిలో చదువుతే సిగ్గుగావుంటుందని దూరదేశయాత్ర చేయటానికి బుద్ధిపుట్టింది. ఏవూరువెడదామని లార్డుబైరన్ పడ్డంత ఆలోచనలోపడ్డాడు. చివరకి మెడ్రాసుమీదికిపోయింది బుద్ధి. అంతట తండ్రికి కార్డురాశాడు. ఏమని? రాజమండ్రిలో మాష్టర్లు అందరు బాగాచెప్పడంలేదనిన్నీ చెన్నపట్నంలో చాలాశ్రద్ధగా చెప్తారు కాబట్టి తాను చెన్నపట్నంకి వెళ్లాలని బద్ధకంకణంతో వున్నాననిన్నీ.

తండ్రిగారి దగ్గఱనుంచి జవాబు రాకముందే కొండలరావు చెన్నపట్నంలో చేరాడు. ట్రిప్లికేనులో తులసింగపెరుమాళ్లవీథిలో 75వ నెంబరులో మేడమీద ఎలెక్ట్రికుఫిటింగ్సుతోవున్న ఒకగదిని 20 రూపాయిలకు అద్దెకు తీసికున్నాడు. పట్నంప్రవేశించడంతోటే, క్రొత్తవూరుగనుక వినోదములన్ని ఒకటొకటే చూస్తూవచ్చేటప్పటికి నాలుగునెలలు సరిపోయింది. ప్రతిరోజూ, బయోస్కోపులకు, డాన్సింగుపార్టీలకు, డ్రామాలకు హాజరు

రు. ఈ మోస్తరుగా ఇక్కడ కాలం గడుపుతూవున్నాడు.

ఇలా వుంటూండగా పేరూరులో రామారావు గారికి టైఫాయిడుజ్వరం వచ్చిందనీ, కుదరటం కష్టమనీ, వెంటనే రమ్మనమనీ, టెలిగ్రాం వచ్చింది ఒకరోజున కొండలరావుకి. డబ్బు, గిబ్బ లెక్క చూచుకుంటే రెండు రూపాయిలకు మించకుండా వుంది. ఎప్పటి కప్పుడు ఇనసాల్ వెంటు పిటీషనరే!. అప్పుడేం చేస్తాడు? తండ్రికి డబ్బుకు రాద్దామంటే ఆయన చావుబ్రతుకులుమీా దున్నాడు. వానికేం వుపాయం తోచలేదు. చివరకి టిక్కెట్టు లేకుండానే రాజమండ్రివరకు వెడ్దామని దృఢనిశ్చయం. చేసుకుని ట్రావెలింగు బ్యాగు, బెడ్డింగులతో రాత్రి 9 గంటలు కాగానే ట్రాంమీాదెక్కి సెంట్రలుస్టేషనుకు వచ్చాడు.

చెన్నపట్నం సెంట్రలుస్టేషనులో ఒక గమ్మత్. ప్లాటుఫారంమీాదికి వెళ్లవలెనంటే బేడపెట్టి టిక్కట్టు కొననక్కరలేదు. ఆటిక్కట్టుకలెక్టర్ల చేతులలో అరణాపారేస్తే వాళ్లు మనకాళ్లక్రింద కుక్కలై మన మూాట, ముల్లె మొయ్యమంటేగూడ మోస్తారు. మన కొండలరావు ఆపద్ధతినిబట్టి ఒక రెండుకాలణా డబ్బులు వాడిమొహాన పారేసి లోపలికి వెళ్లి సెకండుక్లాసు కంపార్టుమెంటులో ఎక్కాడు. రైలు 9-45కు కదిలింది. గూడూరుస్టేషనులో చెక్కింగు. ఎల్లా తప్పించుకోవడం అని మన కొండలరావుకు పెద్దశంక పట్టుకుంది. ఎలాగైతే నేమి ఈవుద్దేశం సంకల్పించుకున్నాడు.

"మనం గాఢనిద్ర పోవాల; అప్పుడు మనను లేపడుగదా! అంతగా లేపుతే అప్పుడు ఆలోచిద్దాం" అని మనస్సులో అనుకుని, వేషం మార్చి పూర్తిగా దొరగారివేషం వేసుకున్నాడు. కాని, నిద్రపట్టలేదు. మనస్సులో 'పట్టుకుంటారేమో నలుగురిలోను అవమానం చేస్తారేమో' అని పీకుతూవున్నది. ధైర్యం తెచ్చుకుని కాళ్లు జంగచాచుకుని పడుకున్నాడు. గూడూరుస్టేషనుకువచ్చి రైలు ఆగింది సరిగా 3గంట లయ్యేసరికి. చెక్కింగ్ మొదలెట్టారు. క్యారేజిలన్నీ వరసగా చెక్ చేస్తున్నారు. కొండలరావుగారి క్యారేజి దగ్గరకు ఒక అరవటిక్కట్టు కలెక్టరు వచ్చి లేపినాడు. అప్పుడు వారిద్దరికి ఈక్రింది సంభాషణ జరిగింది.

కొం:—ఏమిటయ్యా! నన్ను లేపుతావ్! నీకేం బుద్ధిపమైనవున్నదా!

టి:—ఎన్క తెలుంగు నల్ల తెరియాదు (నాకు తెలుగు సరిగా తెలియదు) ఇంగ్లీషు సొల్లు (ఇంగ్లీషుతో చెప్పు)

కొం:—ఛీ! పో! అరవగాడు ముండాకొడుకా! నీకు ఈవుద్యోగం ఎవరిచ్చార్రా!

టి:—నీటిక్కట్ ఎంగే ఇరికింది అయ్యా! ఇందకి తీసుకొనిరా!

కొం:—నా టిక్కట్టు ట్రావిలింగు బాక్సులో పెట్టాను. కొంచెంసేపుండిరా. ఇప్పుడు లేదు. నేను మంచినిద్రలోవుంటే నువ్వు లేపడాని కెవడవురా? ఇప్పుడు నీమీాద కేసుపెడ్తాను కబర్ దార్! అని చెంపమీాద నాలుగుటపాకాయలు పేల్చినాడు.

టిక్కెట్టు కలెక్టరుకు మంచిదెబ్బ తగిలింది. లబోలబో అని మొత్తుకుంటూ వుడాయించాడు.

రాజమండ్రికి 11½ గంటలకి ప్రవేశించి పొద్దున పడవమీద పేరూరుకు 11 గంటలకు చేరుకున్నాడు.



“నా టిక్కెట్టు ట్రావెలింగుబాక్సులో పెట్టాను. కొంచెంసే వుండిరా

ఈగండం గడిచి పిండం బైటపడ్డదన్నట్లు సంతోషపడ్డాడు కొండలరావు.

బెజవాడలో 9½ గంటలకు దిగి దిగంగానే పెట్టెతో ఎదురుగావున్న హోటలులోకి భోజనం చేయడానికి వెళ్లాడు కొండలరావు. ఇక్కడ కూడ ఆ సాంబారు మెతుకులే ఎదురుగా వచ్చాయి. ఎల్లాగో ఆ నాలుగు మెతుకులు నోట్లో వేసుకొని ఇటుఅటు షికారుచేసేటప్పటికి 12 గంటలు వేశారు. అన్నిరైళ్లు వెళ్లినవి. టిక్కెట్టుకలెక్టర్లంతా వెళ్లారు. పెట్టె హోటలులోనే వుంచి వూళ్లోకి ఒకసారి షికారుకు వెళ్లాడు కొండలరావు. వూరంతా దిమ్మతిరిగి సాయంకాలం 6 గంటల బండిమీద

ఇంటికి వెళ్లంగానే తండ్రిగారు పరలోకానికి ప్రవేశించారని తెలిసి కొంచెంసేపు విచారించాడు. 11 రోజులు అయిపోయినతర్వాత స్తిమితముగా ఒకనాడు కూర్చుని తాను ఖర్చుచేసినదంతా లెక్కా డొక్కా చూచుకునేసరికి 3000 రూపాయలకు కొద్దో గొప్పో ఎక్కువైనట్లు తేలింది. అప్పుడుఅయ్యగారుపస్తాయించి వృథాగా ఖర్చుచేస్తున్నామని తెలుసుకొన్నారు. ఆ 3000 రూపాయీల అప్పుకు 3 ఎకరాలమ్మి తక్కిన 12 ఎకరాలైనా బాగుచేసికొందామని, ఇంకబుద్ధివచ్చింది ఏదో ఇక్కడనేవుండి వ్యవసాయం చేసుకుందామని అనుకున్నాడు.